శివమంత్రలేఖ యచ్చెరువు వట్రిల్లి
భువి నేటి కెదురెక్కఁ బారఁబారఁ బట్టి
కూడ జైనుల నెల్లఁ గొఱ్ఱు లెక్కించి
[౧]కూడిమై వసదుల రూపడఁగింప
నవి యేల వేయు, జైనాధికు లెల్ల
భువి లేరె? నాఁ డెందఁబోయిరి ?—మఱియు,
నదిగాక నిడుమారఁ డను చోడనృపతి
వెదకుచుఁ దన యేలు విశ్వధరిత్రిఁ
గల జైనమునుల నొక్కటఁ బిలుపించి
వలయు తర్కంబుల వారి నోడించి
తవిలి క్రాఁగిన [౨]కొర్లతలలు గ్రిందుగను
దివియ నాఁ డెం దేఁగితిరి మీర లెల్ల
వారక మఱియును వాగీశనాయ-
నారిని బట్టి నానావిధంబులను
జ్వాలనార్చులను నూఁకఁ జేదంతిఁ గట్టి
జలముల ముంప, విషముఁ బ్రయోగింప,
మహితపంచాక్షరీమంత్రంబుచేత
దహనేభ జలవిషోద్ధతి దర్పమడఁచి
యజైనముఖ్యుల నందఱఁ జంప

౧. ప్రోది. ౨. కొర్ల.

'మెచ్చితి సాంఖ్య! నీ మేదురభక్తి,
కిచ్చెద వేఁడు మభీష్టార్థ' మనుడు
శాక్యుఁ డంతకుమున్న చక్కఁ జాఁగిలుచు
వాక్యసంస్తోత్రపూర్వకముగ మ్రొక్కి,
'వేయును నవి యేల, వినుము విన్నపము,
నాయాచరించు నన్యాయంపుభక్తి
న్యాయంపుభక్తిగా నవధరించితిరి
యేయెడ నిది సాలదే దయాంభోధి!
కరుణాపరిష్కార! కారుణ్యపూర!
భరితగుణాత్మ! కృపాపరతంత్ర!'
యనుచు వెండియు మ్రొక్క వారుఁ దాక్షణంబ
యనుపమ కనక దివ్య విమానమునను
గొనిపోయెఁ గైలాసకుధర మేఁగుచును
జిన[1]బుద్ధ ముఖ్య[2]సంచిత సమయములు
మును దొండమండలంబున నిస్తుషముగ
ననఘుండు సాంఖ్యనైనారు శపించి
జైన బౌద్ధాది దుస్సమయముల్ దుడువఁ-
గా నాఁడు లేరె యీ జైను లిద్దరను?
గావున జైనతర్కము లుడుగుఁ' డని

---

౧. బంధు. ౨. కల్పిత.

నా కులాద్రులుఁ బర్వతాభరణేంద్రు
లేక శంఖంబుల ల్లెలమిఁ బూరింప,
గతి నుబ్బి రుండాభరణులు రుండముల
నతులిత దీర్ఘ కాహళముల ట్లూఁద,
నలరుచు హరి౧విరించ్యాది కూర్మాంగ-
ములు పటుపటహ విస్ఫురణ ౨మ్రోయింపఁ,
గాలభైరవు లజు ఘనకపాలంబు
దోలుఁ దప్పటముల లీల ౩విన్పింప,
౪గాలరుద్రులు హరికోలెమ్ము లెలమిఁ
గోలాట౫గాడియల కౌమరున నేయ,
నలరి తత్త్వములఁ దత్త్వాభరణేంద్రు
లిల జయఘంటల ల్లెలమి వాయింప,
౬నేల నింగియు మహాకాళులు సిద్ధ-
తాళముల్ ౭గదియించి తారు వాయింపఁ,
దగిలి రుద్రాంగనాతతులు దిగ్వితతి
నొగిఁ ౮గాంస్యతాళంబు౯లోలి వాయింప,
నతిలీలఁ ౧౦బ్రమథాంగనావలి ౧౧వెట్టు

౧. హరులా. ౨. వా. ౩. గా. ౪. లీ. ౫. కండె; కొండె. ౬. నేలయు నింగియుఁ గాలాంతకులును. ౭. ల్లాఁగూర్చి; డాయించి; వాయించి. ౮. సప్త. ౯. నోజ. ౧౦. నమరా. ౧౧. బెట్టు; వెట్లు.

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| ౭౮ | ౯ | అస్మద్వేష | అస్మద్ద్వేష |
| ౮౯ | ౧౧ | మంత్ర, 'తేన' | 'మంత్రి, తేన' |
| ౯౭ | ౧౯ | నాధా | నాథా |
| ౯౯ | ౧౩ | న హి | స హి |
| ౧౦౭ | ౪, ౬ | అటికాళ్లఁ | అఱకాళ్లఁ |
| ౧౧౦ | ౧౫ | గవాన్ సర్పిః | గవాఙ్ త్సర్పిః |
| ౧౧౮ | ౧౬ | నఱుఁగుపై | నరుఁగుపై |
| ౧౨౪ | ౪ | మత్తి గాడు | మత్తి గాఁడు |
| ౧౨౬ | ౧౧ | సందడింపుచు | సందడింపుడు |
| ౧౩౯ | ౫ | చౌడయ్య | చౌఁడయ్య |
| ,, | ౭ | నవచిన | నసిచిన |
| ౧౪౨ | ౧౦ | భక్తిహీనులు | భక్తిహీనుల |
| ౧౪౫ | ౧౨ | బాపని | బాఁపని |
| ౧౪౬ | ౩ | పోవంగఁబడడు | పోవంగఁబడుడు |
| ౧౪౭ | ౧౦ | కలసె | కలిసె |
| ౧౫౩ | ౧౧ | చేయుఁబుణ్యంబు | చేయుపుణ్యంబు |
| ౧౬౦ | ౧౮ | దటి తటి | దటీఁదటి |
| ౧౬౭ | ౭ | చేసుకో | చేసికో |
| ౧౭౭ | ౧౬ | వఱపక | వఱుపక |
| ౧౯౧ | ౧౧ | వఱప | వఱుప |
| ౨౦౨ | ౧౧ | మోకాలికిని | మోఁకాలికిని |
| ౨౨౫ | ౧౩ | మనస్పర్శనం | మనస్స్పర్శనం |
| ౨౨౮ | ౧౪ | బొలతి | బొలఁతి |
| ౨౩౯ | ౧౧ | సునసులో | మనసులో |
| ౨౭౦ | ౯ | గొరిగించికొని | గొఱిగించుకొని |

